క్లుప్తంగా

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి తహసీల్దార్‌గా పని చేసి మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పసుల రాంరెడ్డిని గురువారం కల్వకుర్తిలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ కిశోర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ చారిపాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మైనారిటీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 148 అభ్యర్థులకు 132 మంది హాజరైనట్లు ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

కందనూలు: రైతులకు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని ఎంపీ రాములు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరపున సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన ఎత్తపు అనూషకు కొంత కాలంగా అనారోగ్యం బాధపడుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ. 2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు ఎల్‌ఓసీ అందజేశారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లికి చెందిన ప్రిన్సితకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.32వేలకు సంబంధించిన చెక్కును వైస్ ఎంపీపీ గోవర్దన్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో భాగంగా మేడిపూర్‌లో శిక్షణ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ అధికారి తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాన్పుల సంఖ్య పెంచాలి

ఉప్పునుంతల: ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పుల సంఖ్యను పెంచేందుకు వైద్య సిబ్బంది కృషిచేయాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్ చంద్ర సూచించారు. గురువారం స్థానిక పీహెచ్‌సీని ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.

ఎంపీడీఓ సందర్శన

అమ్రాబాద్: మండలంలోని తిర్మలాపూర్(బీకే)లోని ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంపీడీఓ రామ్మోహన్ సందర్శించారు. మధ్యాహ్న భోజనం, రికార్డులు పరిశీలించారు.

నూతన ఎస్‌ఐగా సురేష్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్‌ఐగా సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న రామేశ్వర్‌రెడ్డి నాగర్‌కర్నూల్ బదిలీ అయ్యారు. నాగర్‌కర్నూల్ టూటౌన్ ఎస్‌ఐ విధులు నిర్వర్తిస్తున్న సురేష్ బదిలీపై మండలానికి వచ్చారు.

తాడూరు: మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాములు గౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్‌ఐగా పనిచేసిన శ్రీనివాసులు భూత్పూర్‌కు బదిలీ అయ్యారు. వీపనగండ్లలో పనిచేసిన రామన్‌గౌడ్ తాడూరు ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టారు.

10వ తేదీ నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర

తెలకపల్లి: ఈ నెల 10వ తేదీ నుంచి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మండలంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన తెలకపల్లిలో ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, పాల్గొన్నారు.

గడప గడపకు బీజేపీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎన్మన్‌బెట్లలో గడప గడపకు బీజేపీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్, శేఖర్ ఉన్నారు.

కోడేరు: మండలంలోని మూలమడత తండాకు చెందిన తండా వాసులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు, కొల్లాపూర్ ఇన్‌చార్జి ఎలేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో గురువారం బీజేపీలో చేరారు. అనంతరం అదే తండాకు చెందిన కేతావత్ శివకుమార్ కరాటే పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో అభినందించారు.

స్వీపర్ల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ పార్కులో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 34వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్వీపర్లు ధర్నా శిబిరం వద్ద ఉరి వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, వెంకటయ్య గౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్

కందనూలు: రైతు రుణమాఫీపై సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనపై గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకలు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ప్రధాన రోడ్డుపై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.


కల్వకుర్తిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయికులు

కల్వకుర్తి: పట్టణంలోని క్యాంపు కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం పాలాభిషేకం చేశారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోతుల వెంకటేష్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహించారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు.

తాడూరు: మండలంలోని ఎటిదారిపల్లిలో వైస్ ఎంపీపీ శివలీల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బల్మూరు లింగాలలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తాలో పార్టీ నాయకులు, పెద్దకొత్తపల్లి మండలం మారేడుమాన్‌దిన్నె జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, కోడేరులో రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ జగదీశ్వర్‌రావు, వెల్దండ, చారకొండలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపతిరెడ్డి, ఏదిరే రవీందర్ ఊర్కొండలో రాష్ట్ర నాయకుడు గిరి నాయక్, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, తెలకపల్లిలో ఎంపీపీ కొమ్ము మధు ఆధ్వర్యంలో పాలాభిషేకాలతో పాటు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అమ్రాబాద్‌లో ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.


జిల్లా కేంద్రంలో పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు


తెలకపల్లిలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తల్లిపాలే బిడ్డకు రక్ష


కల్వకుర్తిలో సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


వెల్దండలో ..

కల్వకుర్తి టౌన్: తల్లిపాలే బిడ్డకు రక్ష అని కల్వకుర్తి సీడీపీఓ వెంకటమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్–1లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి చిన్నారులకు తల్లులతో కలిసి బాలామృతంతో అన్నప్రాసన చేయించారు. సూపర్‌వైజర్ పద్మావతి, వైద్యులు సౌమ్య, సాయినాథ్, పోషణ్ అభియాన్ సభ్యుడు వెంకట్, నిర్మల, అరుణ, పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని చెన్నారంలో తల్లిపాల వారోత్సవాలకు జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి హాజరయ్యారు. సర్పంచ్ రవిచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ –3లో సర్పంచ్ కట్టా సరిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీపాషా హాజరై తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని పేర్కొన్నారు.

వెల్దండ: పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు తాగించాలని ఎంపీపీ విజయ అన్నారు. అనంతరం బాలింతలకు, గర్భిణిలకు బాలామృతంను పంపిణీచేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూప, శ్రీమతి, అశ్విని, ఉన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం సార్లపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సువర్ణ వివరించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఊర్కొండ: చంటి బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠం అని ఎంపీడీఓ ప్రభాకర్, ఎంపీఓ వెంకటేశం అన్నారు. మండలంలోని ఇప్పపహాడ్‌లో గ్రామ పంచాయతీలో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ వనిజ బాలస్వామి, పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టిన బిడ్డకు తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఏఎన్ఎం అలివేల అన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. కార్మికులు వినూత్నంగా నిరసన తెలుపుతున్నారు. జిల్లాకేంద్రంలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. తాడూరులో ర్యాలీ నిర్వహించారు. వెల్దండలో ఉరేసుకొని నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో, కొల్లాపూర్‌లో, పెద్దకొత్తపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కొల్లాపూర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు మద్దతు ప్రకటించారు. – సాక్షి, నెట్‌వర్క్


జిల్లా కేంద్రంలో బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయితీ కార్మికులు


వెల్దండలో ఉరివేసుకొని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అల్బెండజోల్ మాత్రల పంపిణీ

వెల్దండ: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, మోడల్ హైస్కూల్‌లో ఎంపీపీ విజయ, డాక్టర్ సర్వాప అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ చంద్రశేఖర్ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ, ఎంపీటీసీ సుమలత, కోఆప్షన్‌మెంబర్ మతీన్, రాజేష్, జైరాం యాదవ్, శివరామకృష్ణ, పోతుల వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని తుమ్మలసూగూరు పాఠశాలలో విద్యార్థులకు ఎన్‌డీటీ మాత్రలను వేశారు. ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, సుజీవన్‌రెడ్డితో పాటు అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఏయూపీఎస్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. హెచ్ఎం రాంచంద్రయ్య పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. వైద్యాధికారి అనిల్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటమ్మ హాజరయ్యారు.


వెల్దండలో మాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఉప్పునుంతల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వప్న అల్బెండజోల్ మాత్రలు వేశారు. సర్పంచ్ కట్టా సరిత, ఫార్మసిస్టు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

అమ్రాబాద్: పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వైద్యాధికారి గౌతమ్ అందజేశారు.

ఊర్కొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ, పాఠశాలలో సర్పంచ్ కొమ్ము రాజయ్య మాత్రలు పంపిణీ చేశారు.

దోమలపెంట: దోమలపెంట, ఈగలపెంటలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెల్త్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ పంపిణీ చేశారు.

కొల్లాపూర్: కేజీబీవీ విద్యాలయంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ కొమ్ము రాజయ్య, ఎంపీపీ బోజ్యానాయక్ ఉన్నారు.

సంస్మరణ సభ విజయవంతం చేయాలి

మన్ననూర్: ఈ నెల 6న అచ్చంపేట పట్టణంలోని టీఎన్‌జీఓ భవనంలో నిర్వహించే దళిత మృతవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని కేఎన్‌పీఎస్ జిల్లా కన్వీనర్ ముద్దునూరి లక్ష్మీ నారాయణ గురువారం ఓ ప్రకటనలో కోరారు. సీఎల్‌సీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ భూషన్ హాజరవుతారని పేర్కొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఉస్సేన్, జగదీస్, బాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

కల్వకుర్తి టౌన్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన ఉండాలని యునానీ వైద్యుడు ఖలీల్ అన్నారు. గురువారం పట్టణంలోని బలరాంనగర్ కాలనీలో యునానీ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో మాన్‌సూన్ మెడికల్ క్యాంపును నిర్వహించారు. 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు.

కళాజాత ప్రదర్శన

లింగాల: మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక కళాజాత బృందం ఆటపాటల ద్వారా సీజనల్ వ్యాధులు, ఓటరు, హరితహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. శివనాగులు, జల్లి కృష్ణ, సుఖేందర్, పార్వతమ్మ, రేణుక పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను అచ్చంపేట వ్యవసాయ సంచాలకులు ఎం చంద్రశేఖర్, అమ్రాబాద్ ఏఓ సందీప్‌లు గురువారం తనిఖీ చేశారు. రిజిస్టర్లు, పురుగుల మందులు, ఎరువులను విత్తనాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి

కల్వకుర్తిరూరల్: ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించే గ్రూప్–2 పరీక్షా కేంద్రాల వద్ద దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించాలని ఎన్‌పీఆర్డీ సంఘం అధ్యక్షుడు గౌతం గురువారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

కంప్యూటర్ల అందజేత



కందనూలు : ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం జిల్లా ట్రాన్స్‌పోర్టు కార్యాలయానికి ఎంజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి ఎలక్ట్రానిక్ సామగ్రిని డీటీఓ ఎర్రి స్వామికి అందజేశారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లో భాగంగా స్లాట్ బుకింగ్ కోసం అవసరమైన కంప్యూటర్ సిస్టమ్స్, వెబ్ కెమెరాలు, డిజిటల్ సిగ్నేచర్ ప్యాడ్స్, ప్రింటర్స్ అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

నిర్మాణంపై విచారణ

అమ్రాబాద్: మండలంలోని తిర్మాలాపూర్(బీకే)లో గ్రామానికి చెందిన రామయ్య ప్రధాన వీధిని కొంత మేర ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టుతున్నాడని గ్రామానికి చెందిన వెంకటేష్ ఇటీవల జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు గురువారం మండల పంచాయతీ విస్తీర్ణాధికారి వెంటకయ్య గ్రామాన్ని సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు.

పాడిఆవు మృతి

వెల్దండ: మండలంలోని మైసమ్మపల్లుతండాలో వద్యావత్ శ్రీరామ్‌కు చెందిన పాడిఆవు గురువారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. పాడి ఆవు విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

కళాకారుడికి నివాళి

మన్ననూర్: శ్రీరంగాపూర్ నాగసాల గ్రామానికి చెందిన కళాకారుడు కుర్మయ్య గురువారం మృతి చెందాడు. ఈ మేరకు కవి, గాయకుడు మాడ్గుల నర్సింహ్మ నివాళులర్పించారు.

జెడ్పీటీసీ భావోద్వేగం

అమ్రాబాద్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని జెడ్పీటీసీ భావోద్వేగంతో మాట్లాడారు.

మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

నాగర్‌కర్నూల్‌రూరల్: మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మిషన్ భగీరథ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం నర్సింహ మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్‌ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, మారేడు శివశంకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు రాము, కుమార్, నవీన్, హరీష్, లవన్, భాస్కర్ వాలియా, రవీందర్, వెంకటేష్, రమణ, రాజు, సాయిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

సీఎంను కలిసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం శాసనసభలో కలిశారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని కడ్తాల్‌మండల కేంద్రం వరకు మెట్రో రైల్‌ను పొడగించేందుకు సీఎం అంగీకరించడంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఏజీపీ శశిధర్‌రెడ్డి

బిజినేపల్లి : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణను జిల్లాలోని బిజినేపల్లి మండలం పాలెం గ్రామవాసి హైకోర్టు ఏజీపీ కాశిరెడ్డి శశిధర్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైకోర్టు జడ్జిగా నియామకం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మన్ననూర్: చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్లు జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. అప్పాపూర్ గ్రామంతో పాటూ గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లాయిపల్లి, భౌరాపూర్, రాంపూర్ చెంచు పెంటల్లో రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా, మొబైల్ యూనిట్ సంయుక్తంగా వైద్య శిబిరాలు నిర్వహించారు. చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదే విధంగా చిన్నారులకు బిస్కెట్ పాకెట్లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ రమేష్‌రెడ్డి, అశోక్ ప్రసాద్, హరినాయక్, లోక్యానాయక్, కృష్ణారావు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.


చెంచులతో డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి


అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ


పెద్దకొత్తపల్లిలో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకొంటున్న జూపల్లి వర్గీయులు

అమ్రాబాద్: అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఎంకే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్, ఎంపీపీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న దర్గాలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వంశీకృష్ణ స్వంత డబ్బులతో బోరు వేయించగా సమృద్ధిగా నీరు రావడంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. గోపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గౌరీశంకర్, ఖాజా, గౌస్, ఖాదర్, రఫీ, అమీర్, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు..

పెంట్లవెల్లి: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరికపై మండలంలోని పాత బస్టాండ్‌లో సువర్ణ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, నాయకులతో కలిసి పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు.

కొల్లాపూర్: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేరికపై సంతోషం వ్యక్తం చేస్తూ పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో పటాకులు కాల్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హన్మంతునాయక్, నాయకులు వంగ రాజశేఖర్‌గౌడ్, మేకల నాగరాజు, పసుపుల తదితరులున్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, దేవల్‌తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని వీరంరాజ్‌పల్లిలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిక్లరేషన్ కరపత్రాలను పంచారు.

రామన్ గౌడ్, కంటె నేతాజీలకు డాక్టరేట్


రామన్ గౌడ్


కంటె నేతాజీ

కందనూలు: మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా పని చేస్తున్న జిల్లా కేంద్రానికి చెందిన వేముల రామన్ గౌడ్‌కు రాజస్థాన్ రాష్ట్రంలోని ఆల్వార్ సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేశారు. భారతదేశంలో ఆంగ్ల నవలలుపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు. ఈమేరకు తోటి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పాపయ్యకు డాక్టరేట్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ మల్లేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'డయాస్పొరిక్ ఎలిమెంట్స్ ఇన్ పోస్టు కొలొనియల్ ఇండియన్ ఇంగ్లిష్‌పై పరిశోధనలు చేశారు.

కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన కంటె నేతాజీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి: మండల కేంద్రానికి చెందిన సామ వెంకటేష్ ఇటీవల మృతిచెందాడు. గురువారం 1996–97 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి స్నేహితులు రూ. 27 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈశ్వర్, యాదగిరి, జైపాల్, అనిల్, చంద్రోజీ, శివాజీ, నరేందర్, శ్రీను, పార్వతమ్మ, వసంత, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

చారకొండ: మండలంలోని అగ్రహారం తండాకు చెందిన నేనావత్ గాయత్రి జార్ఖండ్ రాష్ట్రంలో ఐఐటీలో సీటు సాధించింది. దీంతో చదువునిమిత్తం సర్పంచ్ ప్రశాంత్ నాయక్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.


బిజినేపల్లిలో నగదు అందిస్తున్న స్నేహితులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన బక్కయ్య పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నాడు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను ఈ సంస్థ సభ్యులు బక్కయ్యకు అందజేశారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు



వెల్దండ: మండలంలోని పల్లుతండాలో గురువారం తీజ్ ఉత్సవాలు(మొలకల పండగ) ఘనంగా నిర్వహించారు. కులదేవతలకు నైవేద్యం సమర్పించారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

బల్మూర్: మండలంలోని కొండనాగుల గ్రామానికి చెందిన రేవంత్‌రెడ్డి గురువారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

డ్రమ్ సీడర్ వరిసాగు..

బల్మూర్: రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేసేయడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయాధికారి మహేష్‌కుమార్ సూచించారు. మండలంలోని బాణాలలో గురువారం డ్రమ్ సీడర్‌తో వరిసాగు విధానంపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం

బల్మూర్: మండలంలోని కొండనాగుల ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు ఇటీవల వివిధ యూనివర్సిటీల నుంచి పీహెచ్‌డీ పట్టాలు పొందడంతో వారిని గురువారం ప్రిన్సిపాల్ డా.రామచంద్రం ఆధ్వర్యంలో సన్మానించారు. అధ్యాపకులు వెంకటయ్య, అశోక్‌కుమార్‌లను శాలూవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరంగి రవి, జానీబాబు, దూప్‌సింగ్, లక్ష్మణ్‌గౌడ్, వెంకటస్వామి, పాల్గొన్నారు.